

అరిగే రామారావు

# మనస్సు పువ్వులాంటిది!

రాత్రి తొమ్మిదిగంటలవుతూంది.

మధుమూర్తి డ్రాయింగురూంలో కూర్చుని 'టైమ్' మేగ్‌జైన్ చదువుతున్నాడు.

జానకి డైనింగ్‌రూంలో పిల్లలకు అన్నాలు వడ్డిస్తోంది.

ఎక్వేరియంలోని చేపపిల్లలు జలసంచారం చేస్తున్నాయి. ఫ్రిజ్‌మీద అలంకారంగా పెట్టిన మనీప్లాంట్, యింట్లోంచి బయటికి పారిపోయి ఆడుకోవాలనే పాపాయిలాగా ఆ చిన్నిమూతి సీసాలో గిలిగిల్లాడుతూంది.

జానకి పెద్దకొడుకు రవి తన స్కూలు కబుర్లు చెపుతూ తన ఇద్దరి చెల్లెళ్ళను నవ్విస్తున్నాడు. మధులత, సుమలతలు అన్నయ్య కబుర్లువింటూ అన్నాలు సరిగ్గా తినటంలేదు.

"ఒరేయ్ కబుర్లుమాని అన్నాలు తినండిరా బాబు!" అని మధ్యమధ్యలో పైకి అంటున్నా జానకికీ లోపల పిల్లల ముచ్చట్లు వినాలనే వుంది.

ముద్దులు మూటకట్టే తన ముగ్గురి పిల్లల ముచ్చట్లు వింటూంటే జానకికీ కడుపునిండి పోతూంది.

రవికి పధ్నాల్గేళ్ళు. పబ్లిక్ స్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. ఆడపిల్లలిద్దరికి ఏడేళ్ళు. కవలపిల్లలు. సెంట్ ఆన్స్‌లో సెకండ్‌క్లాస్ చదువుతున్నారు.

రవి వుత్తకబుర్లప్రోగు. చురుకుపాలు ఎక్కువ. ఒక్క చదువులోనేకాదు ఆటపాటల్లో కూడ ముందేవుంటాడు. రవి అంటే వాళ్ళ డాడీకి ప్రాణం. బయటికి కనబడనీయడుగాని తనకుకూడా వాడంటే ప్రేమే, ప్రాణమే! మరి పెద్దకొడుకూ ఒక్కకొడుకూ వాడేగా

రవి వాళ్ళ స్కూల్లో జరిగిన మేజిక్ షో గురించి ఇంతకింత చేసి చెపుతూనవ్విస్తున్నాడు.

సడెన్‌గా చెపుతూన్న కబురాపేసి, "డాడీ. రేడియో పెట్టు" అని ఒక్కగావుకేక పెట్టాడు.

జానకి విసుగ్గా "అన్నాలుతింటూ, ఇప్పుడు నీకు రేడియో ఎందుకు రవీ?" అంది.

"అబ్బ, విను మమ్మీ! 'ప్రేమాభిషేకం' లోని సాంగ్‌వస్తోంది?" అని మళ్ళి. "డాడీ! ప్లీజ్ రేడియో పెట్టు డాడీ "అంటూ అరిచాడు.

ప్రక్కబ్లాక్‌లోంచి 'ఆగదు ఏ నిమిషం నీకోసం–' అని వినిపిస్తోంది.

వీడికి వయస్సుకే ఇంత పాటలపిచ్చి ఏమిటో అని నవ్వుకుంది జానకి.

"....సాంగ్ అయిపోతోంది. అబ్బ రేడియో పెట్టుడాడీ!" అని మూడోసారి మళ్ళీ కేకపెట్టాడు.

మధుమూర్తి విసుగ్గా లేచి చదువుతున్న పుస్తకం ప్రక్కన పడేసి లేచాడు. ఎదురుగా టేబిల్‌మీదవున్న రేడియోదగర కెళ్ళాడు.

ఏమనుకున్నాడో ఏమో రేడియోపెట్టబోయి మానేసి మళ్ళీవచ్చి సోఫాలో యధాస్థానంలో కూర్చున్నాడు.

డ్రాయింగు రూంలోంచి ఎంతకీ రేడియో పాట వినిపించకబోయేసరికి రవి తింటున్న అన్నం వదిలేసి ఎంగిలిచేత్తో డ్రాయింగురూంలోకి వచ్చేసాడు.

సోఫాలో బొమ్మలాగా చేతులు కట్టుకుని కూర్చుని రేడియోవంకే తదేకంగా చూస్తున్న తండ్రివంక కోపంగా చూశాడు.

ఆయన్ని దాటుకుని రేడియోదగ్గరి కెళ్ళి ఎడంచేత్తో ట్యూన్ చేశాడు.

"ఇప్పుడు మీరువిన్నపాట 'ప్రేమాభిషేకం' చిత్రంలోనిది...." అని వినిపించింది.


రవి కోపంగా రేడియో ఆఫ్ చేశాడు.

విసురుగా బయటికిపోతూ "వాట్ డాడీ! కాస రేడియో పెటమంటే అంత ఇదై పోతావ్?" నిష్ఠూరంగా అన్నాడు.

మధుమూర్తి మాత్రం నిశ్చింతగా అలాగే కూర్చున్నాడు.

రవి ఉన్నబుచ్చుకున్న మొగంతో చ్చి

**జానకి గదిలో మంచంమీద పడుకుంది లోపలికి వచ్చిన భర్తనుచూచి తల ప్రక్కకు త్రిప్పుకుంది మధుమూర్తి మెల్లగా మంచంమీద కూర్చున్నాడు. భార్య భుజంమీద చెయ్యివేసి ఆమె ముఖాన్ని తన వైపుకు త్రిప్పుకున్నాడు. ఆమె కళ్ళనిండా కన్నీరును చూచి చలించిపోయాడు**



కూర్చున్నాడు. తలవంచుకొని అన్నం పూరికే కెలుకుతూ కూర్చున్నాడు. "మంచి సాంగ్ పోయింది! కొత్త రేడియో పెడితే ఏమయిపోతాడో!....' అని తనలో తాను గొణుక్కుంటున్నాడు.

ఇందాకటి నవ్వులులేవు, కబుర్లులేవు.

చెల్లెళ్లిద్దరూ బిక్కమొగాలేసుకుని కూర్చున్నారు.

అంతవరకూ సరదాగా, ఆనందంగావున్న వాతావరణం సీరియస్‌గా, మూడీగా మారిపోయింది.

చిన్నబోయిన మొగంతో తలవంచుకుని కూర్చున్న కొడుకును చూస్తోంటే జానకి మనస్సు చివుక్కుమంది.

బుజ్జగింపుగా, "ఈ మాత్రం దానికే అలా అయిపోతావేం బాబు? అన్నం తిను!" అంది.

అన్నం కలుపుతూ, "డాడీ ఎప్పుడూ

మీరు మెచ్చే నవలలు
కళాప్రపూర్ణ లత
ఊహాగానం ...... 16.00
అంతరంగచిత్రం .. 5.00
మోహనవంశి ..... 6.00
దీపశిఖ ...... 5.00
రాగజలధి ..... 5.00
వారిజ ...... 5.00
మనకిన్నెర ...... 4.25
జీవనస్రవంతి .. 5.00
ఎడారిపువ్వులు .. 6.00
చరిత్రశేషులు .. 4.00
మిగిలిందేమిటి? 4.00
నలినీదళాలు ... 4.00
సప్తస్వరాలు ... 4.50
ఉమర్‌ఖయ్యాం 6.00
ప్రేమరాహిత్యంలో స్త్రీ 4.50
ఆదిమధ్యాంతాలలో 6.50
రక్తపంకం ..... 4.50
పథవిహీన ..... 5.00
పిచ్చివాళ్ళ స్వర్గం 5.50
కాలం కదలిరాని కట్టుబాటు 5.50
నీహారిక ..... 4.50
తిరగబడిన దేవతలు 6.00
మహాయాత్ర ... 5.00
భగవంతుని పంచాయతీ 4.50
జయంతి పబ్లికేషన్స్
ఏలూరురోడ్
విజయవాడ 2

ఇంతే మొన్నా ఇంతే చేశాడు!" అన్నాడు విసుగ్గా.

అవును. ఈయనగారు ఎప్పుడూ ఇంతే రేడియో అంటే ఎలర్జీ ఎందుకో! దాని దగ్గరకు వెళ్ళరు. ముట్టుకోరు. ట్యూన్ చేయరు. కనీసం "ఆఫ్" కూడ చేయరు అదేం విచిత్రమో

ఆ రోజు కూడ ఇలాగే జరిగింది. గెస్టులు ముందు తనకు తలకొట్టేసినంత పనయింది.

ఆరోజు ఆయన ఆఫీసు ఫ్రెండ్స్ ఎవరో వచ్చారు. అందరూ డ్రాయింగు రూంలో కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. తను కిచన్‌లో కాఫీ ఫలహారాలకు ఏర్పాట్లుచేస్తోంది. డ్రాయింగురూంలో రేడియోలో ఏవో పాటలు వస్తున్నాయి.

ఇంతలో ఆయన, "జానకీ! జానకీ!" ఆయన కేకలుపెట్టి పిలుస్తున్నారు. ఏమయిందో ఏవిటో అని తను కంగారుపడుతూ చేస్తున్న పని మధ్యలో వదిలేసి ఆదరాబాదరా వచ్చింది.

"రేడియోలో ఏదో డిస్టర్బెన్స్ వస్తోంది చూడు!" అన్నారు.

రేడియోలో గుర్‌గుర్‌మని శబ్దం వస్తోంది.

తీరా చూస్తే దీనికోసమా తనని అంతగావు కేకలేసి పిలిచింది. తనకు కోపం వచ్చింది. లోపల ఎవరో పరాయి వ్యక్తులున్నారు తను గుమ్మం దగ్గరే నిలబడిపోయింది.


రేడియోలోంచి మళ్ళీ రణగొణ ధ్వని.

ఆయన విసుగ్గా "వెధవ రేడియో. వచ్చి చూడు జానకి ఏంటో!" అన్నారు మళ్ళీ.

తను పమిటను భుజాలమీదకు లాక్కొని గదిలోపలికి వచ్చింది. రేడియోను "ఆఫ్" చేసేసింది.

ఇదంతా ఆ గెస్టులు వింతగా చూస్తున్నారు. తనకు చచ్చే చావయింది! తలవంచుకొని బయటికి వచ్చేసింది.

"ఈ భాగ్యానికి ఆమెను పిలవాలా!"






## వృధా

పుల్లయ్య పిసినారి.

"రాత్రిపూట లైటు వెలిగించకూడదు వృధా ....దండగ...." చెప్పాడు కొడుకు పాండుతో.

"అలాగే.... రాత్రి చీకటిగా వుంటుంది కాబట్టి బట్టలు వేసుకోవడం కూడా దండగే...." అన్నాడు పాండు.

–పి.గణేష్‌కుమార్ (సిరిపూర్ కాగజ్‌నగర్)

ఎవరో అంటున్నారు. తను తలుపు ప్రక్కన ఆగిపోయింది.

"ఈ రేడియోల వ్యవహారం మనకు బొత్తిగా తెలియదు బ్రదర్!" - అదేదో గొప్ప విషయమైనట్టు ఈయనగారు అంటున్నారు.

"వాటే వండర్! ఇంత పెద్ద ఇంజనీరు గారికి రేడియోల సంగతి తెలియదా?"

"వాట్? మీకు రేడియో ట్యూన్ చేయటం తెలియదా? కనీసం ఆఫ్ చెయ్యటం. "ఆన్" చెయ్యటం కూడా తెలియదా? రియల్లీ!"

తను మొగం కందగడ్డలాగా చేసుకొని అక్కడ్నుంచి విసురుగా వెళ్ళిపోయింది. ఆ రోజంతా ఆయనతో మాట్లాడలేదు. అయినా, ఇదేం ఆయనకు పట్టదు. ఆయనగారి ధోరణి ఆయనదే!

....ఇదంతా గుర్తుకు వచ్చి జానకి బరువుగా నిట్టూర్చింది!

ఆ రాత్రి పడుకోబోయేముందు-

భార్య చాలసేపట్నుంచి ముభావంగా వుండటం గమనించి మధుమూర్తి, "వాట్ మేడమ్! వాటీజ్ రాంగ్ విత్ యు?" అన్నాడు నవ్వుతూ.

"మీకసలికి రేడియో అంటే ఇంత ఎలర్జీ ఎందుకండీ? ఇందాక మీరు చేసినదాని బాబు చాలా హర్ట్ అయ్యాడు." అంది.

మధుమూర్తి నవ్వేసి వూరుకున్నాడు. జానక్కి చాలసేపటివరకు నిద్రపట్టలేదు. మంచంలో అటూ ఇటూ మసలుతూంది.

మనస్సునిండా ఇవే ఆలోచన్లు .... తను కాపురానికొచ్చేనాటికి ఈయన దగ్గర రేడియో కూడ లేదు. చేస్తోంది మళ్ళీ పెద్ద ఇంజనీరు వుద్యోగం! ఎంతో సింపుల్‌గా, నిరాడంబ

రంగా వుండేవారు. తనే మెల్లిగా యింటికి కావల్సిన వస్తుసముదాయాన్ని ఒక్కొక్కటే సమకూరుస్తూ వచ్చింది. సోఫా సెటూ, డైనింగ్ టేబిలూ, డబల్‌కాట్స్, ఫ్రిజూ ఆఖరికి టి. వి. కూడా కొనేసింది। ఏవి కొన్నా ఆయన అభ్యంతరం చెప్పలేదు. కాని, రేడియో దగ్గరికి వచ్చేసరికి ఎప్పటి కప్పుడు ఏదో అడ్డు చెప్పుతుండేవారు. "ఇన్ని వుండగా ఆ ఒక్కటీ లేకపోతే ఏంవయిందోయ్" అని అడ్డుపుల్ల వేసేవారు. పోన్లే ఆయనకిష్టం లేనప్పుడు ఎందుకు కొనాల్లే అని సరి పెట్టుకుంది.

కాని యింటికివచ్చే బంధువులూ, గెస్టులూ 'అరే, మీ యింట్లో రేడియో లేదా' అంటూ తెగ ఆశ్చర్యపోతూ ముక్కున వేలేసుకుంటూంటే తనకి ఎలాగో వుండేది। తర్వాత తర్వాత, వుందిగాని, రిపేరుకు యిచ్చాం అని. అబద్ధాలుకూడ చెప్పుతూ వచ్చింది. ఎప్పటి కప్పుడు ఏదో ఒకటిచెప్పి బయటపడుతుండేది.


కాని పిల్లలు పెద్దవాళ్ళు అయ్యాక వాళ యింట్లో రేడియోకూడలేదని పోరటం మొదలు పెటారు. చివరికి వాళ్ళగొడవ భరించలేక రేడియో కొంటానికి వప్పుకున్నారు. అది కొనీ మూడేళ్ళే అయింది। కొనేరోజున కూడా పెద్ద గొడవ. షాపుకు గమ్మంటేగాను అన్నారు. 'మిక్కా ఎలసిందవో కొనుక్కోంతి.' అని విసుక్కున్నారు.

కాని యింట్లో పెట్టిన దగ్గర్నుంచీ ఇదీగొడవ। రేడియో అంటే ఈయనకింత ద్వేషమెందుకో। వాని దగ్గరికి పోవాలంటేనే అదొక భూతమో వయ్యమో అయినట్లు భయపడిపోతారు.

ఇదంతా ఒక పెద్ద 'మిష్టరీ'లాగా వుందని దీర్ఘంగా నిట్టూర్చింది.

ఇది ఇలా వుండగా—.

ఒకసారి జానకి పెదమ్మ కూతురువాళ్ళు హైదరాబాదుకు వచ్చారు. వాళ్ళ తరపు చుట్టా



లెవరికో కేన్సరు వచ్చి కేన్సరు ఆసుపత్రిలో వుంటే చూసిపోదామని వచ్చారు. జానకి పెద్దమ్మ కూతురుకు ఒక కొడుకు వున్నాడు. వాడి పేరు గోపి. పదేళ్ళవాడు. వాళ్ళమ్మతో పాటు వాడూవచ్చాడు. రోజూ వాళ్ళమ్మ కేనర్ ఆసుపత్రికి వెళ్ళుతూంటే గోపి యింట్లోనే వుంటున్నాడు.

గోపివాళ్ళది పల్లెటూరు. పైగా వాళ్ళు కాస్త బీదవాళ్ళు. వాడికి జానకి వాళ్ళింట్లోవున్న చేపల తొట్టె (ఎక్వేరియం). టి. వీ. కేరమ్సూ గోడకున్న పెద పెద్ద పెయింటింగ్సూ..ఇవన్నీ రాజకుమారుల కథల్లోని వింత వింత వస్తువు లాగా కనిపిస్తున్నాయ్! అన్నిటికంటే వాడ్ని బాగా ఆకర్షించింది ఆ చేపల తొట్టి. అందులోని రంగురంగుల చేపపిల్లల్నూ! ఆ చేప పిల్లలు అటూఇటూ బుల్లి బుల్లి పరుగులు తీస్తూంటే వాడికెంతో సరదాగా వుంటుంది. వాడెప్పుడూ ఆ చేపలతొట్టిదగ్గరే వుంటున్నాడు.

ఆ ఉదయం జానకి ఇచ్చిన బిస్కెట్లు తిన కుండా దాచిపెట్టుకున్నాడు. వాళ్ళమ్మ ఆస్పత్రి కెళ్ళిపోయాక మెలగా ఆ చేపలతొట్టి దగ్గరికి జేరాడు. బిస్కెట్లు తుంపులుచేసి ఒక్కొక్క తుంపూ తొట్టెలోవేస్తూ వాట్ని తినటానికి పరుగెత్తుకొచ్చే చేపపిల్లలనుచూస్తూ ఆనందపడి పోతున్నాడు.

ఏదోపనివుండిఅటువైపువచ్చిన జానకి అది చూసింది. ఆమెకు కోపంవచ్చింది.

"నిను దానిదగ్గరికి పోవద్దని ఎన్నిసార్లు చెప్పినా వినవేరా గోపీ! దాంటో చేతులు పెడుతున్నావా?" అని గదించింది.

"లేదు పిన్నీ: వూరికే చూస్తున్నా!" అన్నాడు గోపి.

"చేతులుపెడుతూ లేదని బుకాయిస్తావేం! అదికాస్త పగిలిందంటె ముత్తంపడిపోతాయి" అంటూ వాడిరెక్కపట్టుకొని లాగింది.

"పల్లెటూరి మొగం అనిపించుకున్నావ్!" అంది కోపంగా.

డ్రాయింగ్‌రూంలో అఫీసపని చూసుకుంటున్న మధుమూర్తి ఎప్పుడువచ్చాడో బిరుసలోపలికివచ్చాడు. భార్యను విదిలించికొట్టి ఆమె చేతిలోవున్న గోపీ రెక్కను వదిలించి వాడ్ని దగ్గరకు తీసుకున్నాడు.

జానకి బిత్తరపోయింది.

ఆమెవంక కోపంగా చూస్తూ, "పల్లెటూరి మొగం అంటున్నావ్! నీవు మాత్రం పెద్ద బస్తీదానివా? నీవూ ఆ పల్లెటూర్నుంచి వచ్చిన దానివేగా!" అన్నాడు.

ఆ ఎత్తిపొడుపుకు జానక్కి కోపంవచ్చింది.

"పగులకొడతాడేమో అని అన్నాను. దానికంత సీరియస్ అయిపోతారేంటి? కాకపోయినా వాడు మా తరపువాడేగా మధ్యలో మీకేంటి బాధ?" కోపంగా రెట్టించింది.

మధుమూర్తి వూరికే రెచ్చిపోయాడు. "డోంటాక్ రాట్! నీ తరపువాడైనా, నా తరపువాడైనా వాడు చిన్నపిల్లవాడూ, పసి మనస్సువాడూ: మైండ్ దట్! పసిపిల్లల లేత మనస్సులమీద మన మకిలిముద్రలు వెయ్యవద్దు!"

భార్యను కొట్టలేదన్నమాటేగాని కొట్టినంత పన్జేశాడు.

భర్తకంత కోపం రావటం తనెప్పుడూ చూళ్ళేదు. తననెప్పుడూ ఏ విషయంలోనూ ఇంతలేసి మాటలు అన్లేదు.

మెల్లగా అక్కడ్నుంచి వెళ్ళిపోయింది.

మధుమూర్తి వెనక్కితిరిగి గోపి వంక చూశాడు: పాపం, గోపి బిక్కచచ్చిపోయాడు. దిగాలుబడినిల్చుండిపోయాడు.

మధుమూర్తి మూడ్ మార్చుకుంటూ స్నేహపూర్వకంగా గోపి భుజంమీద చెయ్యి వేశాడు. "రా గోపీ! నీకు చేపల్ని నేను చూపిస్తా! నీకు చేపలంటేయిష్టమా? మీవూళ్లో చేపలున్నాయా? ..." అంటూ బుజ్జగింపుగా దగ్గరకు తీసికున్నాడు.

తొట్టెలో చేపల్ని చూపిస్తూ, పుస్తకాల్లో బొమ్మల్ని చూపిస్తూ, వాల్‌పెయింటింగ్స్‌లోని గుర్రాలను చూపిస్తూ గోపీని అనునయిస్తూ, కబుర్లలోపెట్టి జరిగింది మరిపించాడు. నవ్వించాడు. తానూ నవ్వాడు.

మరికాసేపటికి మామూలుమనిషిఅయ్యాడు. భార్యకోసం యిల్లంతా వెదికాడు.

జానకి గదిలో మంచంమీద పడుకుంది. లోపలికి వచ్చిన భర్తనుచూచి తల ప్రక్కకు త్రిప్పుకుంది.

మధుమూర్తి మెల్లగా మంచంమీద కూర్చున్నాడు. భార్య భుజంమీద చెయ్యివేసి ఆమె మొగాన్ని తనవయిపుకు త్రిప్పుకున్నాడు.

ఆమె కళ్ళనిండా వూరిన కన్నీరును చూచి చలించిపోయాడు.

కన్నీరు తుడుస్తూ "ఐయాం సారీ జానకీ" అన్నాడు.

జానకి ఇంకా బిగుసుకుపోయింది. ఆమె కళ్ళని తన పెదాలతో సుతారంగా తాకుతూ "నీకొక కథ చెప్పనా జానకీ!" అన్నాడు.

జానకి మాట్లాడలేదు. అయినా చెప్ప సాగాడు.




### కాపీ

"ష్.... ఇప్పుడేనా కాపీ చెయ్యవద్దని చెప్పాను...?" అన్నాడు పరీక్ష హాల్లో వాచర్, గోపీని.

"కాపీ చెయ్యద్దన్నారు కదా, అందుకే అడిగి తెలుసుకుంటున్నా..." చెప్పాడు గోపీ.

—కె. నాగమణి (రాజమండ్రి)

వృథాచేయకు —మాధవ్





## పిచ్చిది !

అమ్మాయిని విశాఖపట్నం ఇచ్చారు.
పెళ్ళిపందిట్లో అప్పగింతలు జరుగుతున్నాయి.

"మా అమ్మాయి వట్టిపిచ్చిది బాబూ.. ఎలా చూసుకుంటావో ఏమిటో...." కన్నీళ్ళు పెట్టుకుంది పెళ్ళికూతురుతల్లి.

"మరేం ఫర్వాలేదు.... పిచ్చాసుపత్రి వుందిగా...." ఉదార్పుగా అన్నాడు అల్లుడుగారు.

–గణేష్‌కుమార్ (సిరిపూర్ కాగజ్‌నగర్)

"ఒక వూళ్ళో ఒక అబ్బాయి వున్నాడు. ఆ అబ్బాయి పేరు రాము. రాము వాళ్ళది చాల బీద కుటుంబం. పూటపూటకు వెతుక్కునే కుటుంబం. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం. వాళ్ళ నాన్న వూరికి నాలుగు క్రోసుల దూరంలోవున్న చెలమనుంచి రోజూ పీపాలో మంచినీళ్ళు తీసికొచ్చి యింటింటికి మంచినీళ్ళ బిందెలు మోసేవాడు. రాముకు పన్నెండేళ్ళ వయసు. ఆ ఆడే ఒక్క రెక్కా కూలిపోయింది. ఒకరోజు పీపాబండినీ, బండిలోని వాళ్ళ నాన్ననూ లారీ గుద్దేసింది. రామూ, రాము తల్లీ దిక్కులేని అనాధలైపోయారు.

రాము అప్పుడు హైస్కూల్లో ఆరో తరగతి చదువుతుండేవాడు. దేముడు రాముకు మంచి తెలివితేటలు యిచ్చాడు. క్లాసులో ఫస్టుగా వుండేవాడు.

తమ రెండుపొట్టలకోసం వాళ్ళమ్మ ఎన్నో తంటాలుపడింది. విస్తర్లు కుట్టింది. అప్పడాలు చేసింది. దంపుళ్ళకెళ్ళింది. కోతలకెళ్ళింది. నాట్లుకెళ్ళింది.

రాము కాలేజీ చదువుకొచ్చాడు. అప్పట్లో వాళ్ళ వూళ్ళో కాలేజీలేదు నలభయి మైళ్ళ దూరంలో వున్న బస్తీకి కాలేజీ చదువుకోసం వెళ్ళాడు. అక్కడ వంటిపూట భోజనంకోసం వారాలు కుదుర్చుకున్నాడు. అలా రాము వారాలు చేసుకుంటూ చదువుకుంటున్నాడు. అలా వారాలు కుదుర్చుకున్న ఇళ్ళల్లో సుబ్బాయమ్మగారి ఇల్లొకటి. సుబ్బాయమ్మగారికి భారీకాయంవుంది. వడ్డీవ్యాపారం వుంది. వారాలు పెడతుంది. ధర్మాత్మురాలని అందరూ చెప్పుకోవాలనె కీర్తికాంక్ష వుంది. ఒక పాతమేడ వుంది. ఒక పాత ఉయ్యాల బల్లవుంది. ఒక పాత డొక్కురేడియో కూడా వుంది.

ఒకరోజు రాము వాళ్ళింటికి భోజనానికి వచ్చినప్పుడు సుబ్బాయమ్మగారు 'వంటకు ఆలస్యంవుంది. హాల్లోకూర్చోమ'ని చెప్పారు. రాము హాల్లో కూర్చున్నాడు. అప్పుడు వాళ్ళ రేడియోలో ఏదో హరికథ వస్తోంది. ఇంతలో రేడియోలోంచి పిల్లికూతలు గుర్రు గుర్రు శబ్దాలువస్తున్నాయ్. రాము స్టేషను సరిచేదామని రేడియో దగ్గరికివెళ్ళి సౌండ్ వాల్యూం త్రిప్పబోయాడు. ఇంతలో రేడియో పెద్దగా మొరాయించడం మొదలుపెట్టింది. ఉండి ఉండీ ఇల్లెగిరిపోయేటట్లు కీచు శబ్దాలూ, ధన్ ధన్ మనీ, దడ్‌దడ్‌మనీ భయంకర శబ్దాలు చేయసాగింది.

ఆ కూతలకు వంటింటోంచి సుబ్బాయమ్మగారు పరుగెత్తుకొచ్చింది.

వాల్వ్ సరిచేయబోతున్న రాముమీద కయ్ కయ్‌మని లేచింది. ఇల్లెగిరిపోయేటట్లు అరిచింది. ముష్టితిండి తింటానికివచ్చే ముష్టి వెధవలు వచ్చినపనేదో చూసుకొని. పడేసిందేదో తిని పోవాలిగాని రేడియో జోలికి ఎందుకు పోవాలి? దాన్నెందుకు నాశనంచెయ్యాలి? నీచేతులు వూరుకోవా? నీ ముష్టిబ్రతుక్కు, నీ దిష్టి మొగానికి రేడియో కావల్సివచ్చిందా...? ఇలా ఎన్నో దుర్భాషలాడింది. కారు కూతలు కూసింది.


పాపం రాము ఆ తిట్లకు, ఆ శాపనార్ధాలకు నిలువునా కృంగిపోయాడు. తన్నుకొస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ తలవంచుకుని బయటకు వచ్చేశాడు. మళ్ళీ జన్మలో ఆ గుమ్మం త్రొక్కలేదు.

ఆ సంఘటన అతని లేత మనస్సుమీద చెరగని ముద్రవేసింది. మాయనిగాయం చేసింది. ఒక చీకటితెరని దింపింది.

అతను అలాగే తింటూ తినక, స్కాలర్‌షిప్పుతో ఇతరుల దయాధర్మాలతో ఇంజనీరింగ్ వరకూ చదివాడు. ఉద్యోగం వచ్చింది. ఇంజనీరు అయ్యాడు. అప్పటికే తల్లి చనిపోయింది. పెళ్ళయింది. పిల్లలు పుట్టారు. అంతస్థు పెరిగింది. గొప్పహోదా వచ్చింది. ఇల్లు వుంది. కారు వుంది. జీవితంలో ఆనందంగా వుండటానికి కావాల్సిన హంగులన్నీ వున్నాయి. కాని, రాముకి రేడియో అంటే భయం! దాన్ని ఒక భూతాన్నో దెయ్యాన్నో చూచినట్లుచూస్తాడు. దాని దగ్గరకు వెళ్ళగానే ఆ రోజు సుబ్బాయమ్మగారు తిట్టిన తిట్లన్నీ గుర్తుకువస్తాయి! రేడియోని చేత్తో తాకితే ఎక్కడ అది గుర్-గుర్ మని అరుస్తుందో, మళ్ళీ సుబ్బాయమ్మగారు ఎక్కడ వచ్చి తిట్టుతారో అని భయం? రేడియోను చూడగానే అతని కళ్ళముందు ఆనాటి సుబ్బాయమ్మగారి రుద్రరూపం ప్రత్యక్షమౌతుంది? ఆమె పలికిన దుర్భాషలూ, పెట్టిన శాపనార్ధాలూ అతని చెవుల్లో మారుమ్రోగుతున్నాయి!

---

వేషం —ఎవిఎమ్



# స్లో పాయిజన్

దైనందిన జీవితంలో మనం వివిధ రకాల శబ్దాలు, ధ్వనులు వింటుంటాం. సంగీతం, పాటలు, మాటలు, పక్షి కూతలు తప్ప మిగతావన్నీ కర్ణకఠోరమయినవే చాలావరకు.

ధ్వని, చప్పుడు మనిషికి హానికరమైనవి. ఇవి మన కంటికి కనపడని, తెలుసుకోలేని హానిని నెమ్మదిగా చేస్తాయి. అవాంఛనీయమైన శబ్దాలని మనం 'చప్పుడు' అని అంటాం. ఇది ఒకరినుంచి ఒకరికి అందజేసే మాటలని, సంకేతాలని అడ్డుపరుస్తుంది. పనితనాన్ని, పనిలో ప్రతిభని, నిద్రని, విరామ సమయాన్ని పాడు చేస్తాయి. అన్నిటికంటే మనకి ముఖ్యమైనది ఏమిటంటే ఇటువంటి చప్పుడు మూలాన వినికిడి సమస్య రావటం. దీన్ని నోయిస్ ఇండ్యూస్డ్ హియరింగ్ లాస్ (NIHL) అని అంటాం. ఈ వ్యాధిలో మామూలుకంటే ఎక్కువ గట్టిగా ధ్వనితరంగాలు వుంటేనే వినబడుతుంది. అంటే ఇది ఒక రకమైన చెవుడు. ఇది శాశ్వతం.

చప్పుడు నిరాఘాటంగా నిలుపుదల లేకుండాగాని, మధ్యలో నిలుపుదలగా వుండిగాని వుండి—అలా సంవత్సరాల తరబడి వింటుంటే వ్యాధి వస్తుంది. లేదా తీవ్రమైన ధ్వనిని కొంతకాలం పాటు విన్నా వినికిడి సమస్య తయారవుతుంది. సమస్య సామాన్యంగా మగవారిలో కనబడుతుంది. సామాన్యంగా వారు వృత్తిరీత్యా శబ్దాలుండేచోట పనిచేయటం జరుగుతుంది. అంతే కాకుండా సైన్యంలో తర్ఫీదు పొందేవారిలో తుపాకీ గుళ్ళ శబ్దాలు వినడం సామాన్యం. పెద్ద శబ్దం మూలాన చెవుడు వచ్చినపుడు దాన్ని 'ఎకౌస్టిక్ ట్రామా (Acoustic TRAUMA)' అని అంటాం. ఇటువంటిది ప్రేలుడు సంభవించినప్పుడు, పిడుగు పడినపుడు జరుగుతుంది. వీరికి అకస్మాత్తుగా చెవుల్లో మోతలు వచ్చి చెవుడు వస్తుంది. తర్వాత కొన్నిరోజులలో క్రమేణా చెవుడు కొంత తగ్గుతుంది.

రణగొణ ధ్వనిచేసే పెద్దపెద్ద యంత్రాలున్న పరిశ్రమల్లో పని చేసేవారికి, లోహపు పనిముట్లు తయారు చేసేవారికి, ఓడలు నిర్మించేవారికి, సమ్మెట పని చేసే వారికి ఇటువంటి వినికిడి సమస్య రావచ్చు. ధ్వనిని డెసిబల్స్‌లో B (A) కొలుస్తారు. P ప్రతిదినం 90 డెసిబల్స్ ధ్వనిలో ఎనిమిది గంటలు, లేదా 93 డెసిబల్స్ ధ్వనిలో నాలుగు గంటలు, లేదా 96 డెసిబల్స్ ధ్వనిలో రెండు గంటలపాటు, లేదా 99 డెసిబల్స్ ధ్వనిలో ఒక గంట పనిచేసినా చెవుడు వచ్చే ఆస్కారం వుంది. దీనిలో మనిషి మనిషికి వ్యత్యాసం వుంది. కొందరు 80 డెసిబల్స్‌లో పని చేస్తేనె వ్యాధికి గురవుతారు.

అందుకే యంత్రాలు, వాహనాలు మొ॥ ఎక్కువగా వున్న పట్టణ వాసుల్లో వ్యాధి అధికం. 150 డెసిబల్స్ కన్నా ఎక్కువ శబ్దం వున్నట్లయితే చెవిలోని కరభేరి, మధ్య చెవు చెడిపోతాయి. లోపలి చెవిలోని సున్నితమైన 'కాక్లియా' అనబడే అవయవంలోని కణాలు శాశ్వతంగా క్షీణించిపోతాయి. రోగికి మాటలు తికమకగా వుంటాయి. వినటం కష్టంగా వుంటుంది, విన్న మాటలని విడమరచే శక్తి లేక విన్న మాటలు గజిబిజిగా వుంటాయి.

ఈ విధంగా సంక్రమించిన వినికిడి సమస్యకి తగిన చికిత్స లేదు. హియరింగ్ ఎయిడ్స్ కొందరికి గుడిలో మెల్లలాగా కొంత ఉపశమనం కలగచేస్తాయి. చికిత్సకంటే వ్యాధి నిరోధక చర్యలే ముఖ్యం. ఇతర దేశాల్లో కార్మికులు 'ఇండస్ట్రియల్ సెక్యూరిటీయాక్ట్' కింద పరిరక్షించబడతారు. మన దేశంలో అంతగా పట్టించుకోరు. వ్యక్తిగతంగా చెవులకి మఫ్లర్ లాంటిది కట్టుకోవటం, చెవుల్లో దూది, ప్లాస్టిక్ ప్లగ్‌లు పెట్టుకుంటే కొంతవరకు మంచిది.

డా॥ వందనపు వెంకటేశ్వర్లు
(ఎం.డి.) ✱

---

ఆ విధంగా 'రేడియో' అతని పాలిటి ఒక పెనుభూతమైంది! దాని మూలంగా వర్తమానంలో అతడెన్నో సమస్యలను ఎదుర్కోవలసి వస్తోంది! అతని భార్యాపిల్లల చికాకులకు, చిరుబురులకు తల వంచవల్సివస్తూంది.

ఇదంతా దేని మూలంగా? ఒక లేత మనస్సుమీద యిల్లాలు దెబ్బతీయటం వల్ల! ఒక యిల్లాలికి ఒక సంపన్నురాలికి బీదవారి పట్లవున్న చులకన భావం వల్ల! తనకు డబ్బు వుంది. ఐశ్వర్యం ఉందనే అహంకారం, గర్వంతో ఒక ధూర్తురాలు, ఒక బీద కుర్రవాని మనస్సునే పూరెమ్మలను త్రుంచివేయటం వల్ల! ఒక లేత మనస్సుమీద "డబ్బూ-డాబూ-దర్పం" అను కత్తివ్రేట్లు పడటంవల్ల....

కథ పూర్తయ్యేసరికి జానకి భర్త వళ్ళో తలపెట్టుకుని అతని మొహంవంకే చూస్తోంది! ఆమె వెచ్చటి కన్నీటితో అతని తొడంతా తడిసి వుంది.

కథ పూర్తికాగానే ఆమె మెల్లగా పైకిలేచి అతని భుజంమీదకు వాలిపోయింది. "నన్ను క్షమించండీ" అంటూ దుఃఖంతో బొంగురుపోయిన గొంతుతో గొణిగింది.

మధుమూర్తి భార్య వీపు మీద చేత్తో మెల్లగా గోముగా రాస్తూండిపోయాడు.

[ఈ కథకు ఇన్‌స్పిరేషన్ ఇచ్చిన శ్రీ సి. హెచ్. హనుమంతురావు గారికి కృతజ్ఞతలతో.... అరిగే రామారావు] ✱